కీ॥శే॥శ్రీ లక్ష్మీ నరసారెడ్డి గారి పెద్ద కర్మ
ప్రత్యేక సంచిక...

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
గురువారం 21-8-2025 పేజీలు - 8
ప్రకాశం

# విద్యతో జీవన యాత్ర

**ఆత్మీయతలతో అద్భుత విజయాలు**
**పొదిలి మండలం బుచ్చనపాలెం గ్రామం నుంచి**
**ఒక కుటుంబం-ఒక ప్రేరణ**
**అతడే పల్లెర్ల లక్ష్మీ నర్సారెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 20)**

పల్లెర్ల లక్ష్మీ నర్సారెడ్డి ఒక సాధారణ రైతు కుటుంబంలో 1963వ సంవత్సరం జులై 15వ తేదిన పొదిలి మండలం బుచ్చనపాలెం గ్రామంలో జన్మించారు. చిన్నతనం నుంచే ఆయనలో చదువు మీద ఆసక్తి, విజ్ఞానం పట్ల ఆకాంక్ష ఎక్కువ. ఆ కాలంలో గ్రామాల్లో విద్యా సదుపాయాలు అంతగా లేని సమయంలోనూ తల్లిదండ్రులు చదువుకుంటేనే భవిష్యత్తు వెలుగుతుంది అనే నమ్మకంతో ఆయనను పాఠశాలకు పంపారు. గ్రామ పాఠశాలలో మొదటి అక్షరాలు నేర్చుకున్న ఆయనకు కష్టపడి చదివే అలవాటు వల్ల ఉపాధ్యాయుల ప్రశంసలు పొందేవారు.

బాల్యంలోనే క్రమశిక్షణ, నిజాయితీ ఆయనకు అలవాటు అయ్యాయి. పాఠశాల విద్య పూర్తి చేసిన తరువాత ఉన్నత విద్య కోసం పట్టణానికి వెళ్లడం ఆయనకు పెద్ద సవాలు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతగా బాగాలేకపోయినా,



తల్లిదండ్రుల, మేనమామ ప్రోత్సాహం, ఆయనలోని తపన కలిసి చదువును కొనసాగించేందుకు తోడ్పడ్డాయి. కష్టాలను లెక్కచేయకుండా, ప్రతి అడ్డంకిని అధిగమిస్తూ ఆయన విద్యను కొనసాగించారు. ఒక చిన్న గ్రామం నుంచి బయటకు వెళ్లి ఉన్నత విద్యను సాధించిన ఆయన కృషి, పట్టుదలే విజయానికి -మిగతా 2లో



# శ్రద్ధాంజలి

మా హృదయ ఫలకాలపై చెక్కిన సజీవ శిల్పం మీ రూపం..
అనురాగానికి చిరునామా మీ హృదయం..
మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం ..నడిచిన ప్రతిదారి సదాశయం..
చేరిన ప్రతి గమ్యం స్ఫూర్తి శిఖరం..మీరే మాకు మార్గదర్శి..
విద్యా రంగానికి గర్వం మీరు.. స్నేహితులకు సర్వం మీరు..
విద్యార్థులకు మహాపర్వం మీరు.. మీ ఆకస్మిక మరణానికి
చింతిస్తూ...
మీ జ్ఞాపకాలతో ముందుకు సాగుతూ.. మీ కుటుంబ సభ్యులు

**కీ॥శే॥ పల్లెర్ల లక్ష్మీ నరసారెడ్డి గారు**
M.A : M.A (Edu)., Rtd. P.G.T Teacher.,
జననం : 15-07-1963 మరణం : 07-08-2025

తల్లి : పల్లెర్ల వెంకమ్మ
భార్య: పల్లెర్ల రాజ్యలక్ష్మి
కుమారుడు: పల్లెర్ల సాయి సందీప్ రెడ్డి
కుమార్తె: నవ్య సింధూరి
అల్లుడు: నటరాజ్ విష్ణు

# విద్యతో జీవన యాత్ర

మూలం అని చూపించారు. విద్యను ఆయుధంగా చేసుకుని, విద్యార్జనలో ఆయన చేసిన ప్రయాణం భవిష్యత్తులో ఆయనను ఉపాధ్యాయుడిగా మారే దారిని చూపింది. చిన్న గ్రామం నుంచి విద్యార్జన చేసి, ఉన్నత విద్యను పూర్తి చేసి, ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టి, అనేక మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన గొప్ప గురువు ఆయన. విద్యా రంగంలోనే కాకుండా కుటుంబ బంధాలను నిలబెట్టుకోవడంలోనూ, విలువలను కాపాడడంలోనూ లక్ష్మీ నర్సారెడ్డి పాత్ర విశేషమైంది. తన కృషి, క్రమశిక్షణ, ఆత్మీయతతో అనేకమందికి మార్గదర్శకుడిగా నిలిచిన ఈయన జీవిత కథ, కేవలం ఒక వ్యక్తి విజయగాథ మాత్రమే కాదు.

### ఆయన విద్యాభ్యాసం సాగిందిలా

ఆయన పొదిలిలోనే బిఏ చదివి, ఆ తరువాత ఆంధ్రా యూనివర్సిటీలో ఎం.ఏ, ఎం.ఈ.డి పూర్తి చేశారు. ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించి హైదరాబాద్ నార్సింగి గురుకుల పాఠశాలలో టిజిటిగా మొదటి నియామకం పొంది తరువాత పిజిటిగా ప్రమోషన్ పొంది నిజామాబాద్ జిల్లాలోని ఉప్పలవాయలో ఆపై అచ్చంపేట, వెలిగొండ, అర్థవీడు, దర్శి, వినుకొండ గురుకుల పాఠశాలల్లో తన విద్యాముద్ర వేశారు. అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చిన స్ఫూర్తి దాయక ఉపాధ్యాయుడిగా పేరు పొందారు. తన బోధనలో క్రమశిక్షణకు ఎంత ప్రాధాన్యం ఇచ్చారో, అదే సమయంలో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కూడా అంతే ప్రాధాన్యం ఇచ్చారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి వారిని ముందుకు నడిపించడం, ప్రతిభావంతులైన విద్యార్థులను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చడం ఆయన బోధన పద్ధతిలో ముఖ్యమైన విశేషం. కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, జీవిత విలువలను, నైతిక సూత్రాలను కూడా విద్యార్థులకు బోధించారు. విజయం కష్టపడి చదివిన వారికే దక్కుతుంది, నిజాయితీ మనిషిని ఎక్కడైనా గౌరవించబడేలా చేస్తుంది అని ఆయన తరచుగా చెప్పే మాటలు అనేక మంది విద్యార్థులలో జీవితాంతం నిలిచిపోయాయి. ఆయన బోధనలో పెరిగిన అనేక మంది విద్యార్థులు నేడు వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులుగా ఎదిగి, సమాజానికి సేవ చేస్తున్నారు.

### కుటుంబానుబంధాలు

లక్ష్మీ నర్సారెడ్డి భార్య రాజ్యలక్ష్మి ఆయనకు తోడుగా నిలిచి పిల్లల పెంపకాన్ని పర్యవేక్షించారు. వారిది ఉమ్మడి కుటుంబం. అమ్మ, నాన్న, అందరూ వారితోనే ఉండేవారు. వారి పిల్లలతో పాటు మేనకోడళ్లు కలిసి పెరిగారు. అందుకే ఇది నాకే కావాలి అన్న మంకుపట్టు ఎప్పుడూ రాలేదు. ఇప్పటికీ సెలవుల్లో అందరూ వారి ఇంట్లోనే కలుస్తారు. రాజ్యలక్ష్మి అత్తగారే మేనత్త కావడంతో పొరపాట్లకు అవకాశం రాలేదు. కోడలిని కూడా కుమార్తెలాగా చూసుకున్నారు. ఇలా పెద్ద కుటుంబం మధ్య పెరిగిన పిల్లల్లో పంచుకోవడం, కలిసిమెలసి జీవించడం సహజంగా అలవడింది. అదే వారి వ్యక్తిత్వానికి పునాది అయింది. ఆయన పెద్ద ఉపాధ్యాయుడిగా, విద్యా ప్రేరణకర్తగా నిలిచినా, దానికి బలమైన ఆధారం ఆయన కుటుంబం. కుటుంబాన్ని ఆయన కేవలం రక్త సంబంధాల సమాహారంగా కాకుండా, విలువలు, అనుబంధాలు, పరస్పర గౌరవం కలిసిన పుణ్యక్షేత్రంగా భావించారు. తల్లిదండ్రుల నుంచి చిన్ననాటి నుంచే నిజాయితీ, క్రమశిక్షణ, పరమార్థం అనే విలువలు నేర్చుకున్నారు. ఆ విలువలే తరువాత ఆయన తన పిల్లలకు వారసత్వంగా అందించారు. కుటుంబ సభ్యులందరినీ సమానంగా చూసుకోవడం, ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని గౌరవించడం ఆయనకు అలవాటే. ఆయన గృహం ఎప్పుడూ ఒక పాఠశాల వాతావరణంలా ఉండేది. పిల్లలకు పాఠశాలలో బోధించే విద్యతో పాటు ఇంటిలో మానవీయ విలువలను నేర్పడం ఆయనకు కర్తవ్యంగా భావించేవారు. “విద్యతోనే కాదు, మంచితనంతోనూ సమాజంలో నిలబడాలి” అని చెప్పినా మాటలు తరతరాల వారికి దిశా నిర్దేశం అయ్యాయి. కుటుంబంలోని మహిళల పట్ల గౌరవం, పిల్లల పట్ల ఆప్యాయత, పెద్దల పట్ల వినమ్రత – ఇవన్నీ ఆయన రోజువారీ జీవనశైలిలో ప్రతిబింబించేవి. అందుకే ఆయన కుటుంబం నేడు సమాజానికి ఒక ఆదర్శంగా నిలిచింది. లక్ష్మీ నర్సారెడ్డి మేనమామ రాజ్యలక్ష్మి తండ్రి నారాయణరెడ్డి టీచర్ రాజ్యలక్ష్మి చిన్న వయస్సులో ఉండగానే చనిపోయారు. ఆ నాటి నుంచి రాజ్యలక్ష్మి కుటుంబ భారాన్ని కూడా లక్ష్మీ నర్సారెడ్డి దగ్గరుండి చూసుకున్నారు. కన్నకొడుకులే తల్లిదండ్రులను చూడని ఈ రోజుల్లో మేనమామ అకాల మరణం అనంతరం మేనమామ కుటుంబ బాధ్యతను తన బాధ్యతగా భావించిన లక్ష్మీ నర్సారెడ్డి నేటి సమాజానికి ఆదర్శప్రాయుడు. కుటుంబాన్ని సమగ్రంగా కాపాడిన నర్సారెడ్డి, “ఇంటి బలమే మనిషి బలం. కుటుంబం ఒకతాటి పైన ఉన్నప్పుడు వ్యక్తి సమాజంలో ఏదైనా సాధించగలడు” అని తరచుగా చెప్పేవారు.

### పిల్లల విజయాలు-కుటుంబ గర్వకారణం

లక్ష్మీ నర్సారెడ్డి కుమారుడు సాయి సందీప్‌రెడ్డి చిన్నప్పటి నుంచే ప్రతిభ చూపాడు. జనవిజ్ఞాన వేదిక, ఒలింపియాడ్లలో అనేక గోల్డ్ మెడల్స్ సాధించాడు. ఎంసెట్, ఐఐటీ వంటి రెండు ప్రధాన పరీక్షల్లోనూ ప్రథమ ర్యాంకులు సాధించాడు. అమెరికాలోని సిఎంయు యూనివర్శిటీలో పిహెచ్‌డీ పూర్తి చేసి, ప్రస్తుతం న్యూయార్క్‌లోని సిటా డెల్ కంపెనీలో క్వాంటిటేటివ్ రీసెర్చర్ పనిచేస్తున్నాడు. అలాగే కుమార్తె నవ్య సింధూరి కూడా ముంబై ఐబిఎస్‌లో ఎంబిఏ పూర్తి చేసి ప్రస్తుతం అమెరికాలోని ఫస్ట్ సోలార్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. ఆమె భర్త నటరాజ విష్ణు కూడా అదే కంపెనీలో ఉన్నారు.

### తల్లిదండ్రుల అనుభవాలు

పిల్లల్లో ఉన్న కసి మీద నీళ్లు చల్లకూడదు. పిల్లలతో గడిపే సమయం లక్ష్మీ నర్సారెడ్డిది తక్కువే అయినా ఒక టీచర్‌గా, తండ్రిగా పర్యవేక్షణ మాత్రం వదల్లేదు. నవ్య, సందీప్ ఇద్దరూ ర్యాంకుల రాకుమారులే. ఇది వంశపారంపర్యమే అని గర్వంగా చెబుతున్నారు. దీనికి తోడు నవ్య, సందీప్ ఇద్దరూ ఎవరితో స్నేహం చేస్తున్నారు అని వారి తల్లి రాజ్యలక్ష్మి గమనించేది. అంతే తప్ప ఆ పిల్లలతో కలవొద్దు అని చెప్పాల్సిన పరిస్థితి ఆమెకు రాలేదు. దేవుని దయ వలన ఇప్పటికీ ఇలాగే సాగుతోంది. స్కూల్ స్థాయి విజయాలే జీవితం. జీవితం అంటే ఇంకా ఎక్కాల్సిన మెట్లు జీవితం అని రాజ్యలక్ష్మి ఎప్పుడూ చెబుతుంది.

### ఆత్మీయతలే మూలధనం

అమ్మానాన్నలతో పాటు అమ్మమ్మ, నానమ్మ, పిన్నమ్మలు, మామయ్యలు ఇంతమంది మధ్య పెరిగిన పిల్లలు అనుబంధాల విలువ తెలిసిన వారిగా తీర్చిదిద్దబడ్డారు. పెద్ద కుటుంబం, పెద్ద అనుబంధం, పెద్ద విలువలు విజయానికి పునాది ఆత్మీయత, మానవత్వం అయ్యాయి. అయితే సందీప్‌లో గెలవాలన్న కసి చిన్నప్పటి నుంచే కనిపించింది. తండ్రి బిజీగా ఉన్నా టీచర్‌గా, తండ్రిగా అవసరమైన పర్యవేక్షణ మాత్రం నిర్లక్ష్యం చేయలేదు. పిల్లల్లో ఉండే ఆ ఫైర్‌ను చల్లారనివ్వకుండా ఉంచడమే తల్లిదండ్రుల బాధ్యత. నవ్య, సందీప్ ఇద్దరికీ ఉన్న ఈ దీక్ష వంశపారంపర్యమే అని నిరూపించారు.

### ఆత్మీయతతో పెరిగిన విజయగాథ

ఒక కుటుంబం అనేది కేవలం రక్త సంబంధాల సమాహారం మాత్రమే కాదు. పరస్పరం గౌరవం, ప్రేమ, ఆప్యాయత, విలువలతో నిండి ఉన్నప్పుడు ఆ కుటుంబం ఒక విశ్వవిద్యాలయంగా మారుతుంది. ఆ విశ్వవిద్యాలయం నుంచి బయటకు వచ్చే పిల్లలు కేవలం చదువులోనే కాదు, జీవన విలువల్లోనూ అగ్రగాములవుతారు. పల్లెర్ల లక్ష్మీ నరసారెడ్డి, రాజ్యలక్ష్మి దంపతుల కుటుంబం అలాంటి ప్రేరణాత్మక ఉదాహరణ.

### విద్య, విలువల సమన్వయం

లక్ష్మీ నరసారెడ్డి ఒక ఉపాధ్యాయుడు. ఆయనకు విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం కాదు, జీవితాన్ని నిలబెట్టే విలువలే ప్రధానమని నమ్మకం. భార్య రాజ్యలక్ష్మి కూడా అదే తత్వాన్ని గుండెల్లో పెట్టుకున్నారు. అందుకే పిల్లల పెంపకంలో ప్రతీ అడుగులోనూ నిజాయితీ, కష్టపడి పనిచేయడం, వినయం అనే మూడు సూత్రాలు నింపారు.

### ఆత్మీయతే నిజమైన ఆస్తి

ఈ కుటుంబం చెప్పే పెద్ద పాఠం ఏమిటంటే డిగ్రీలు, డబ్బు, ఉద్యోగాలు అంతిమ లక్ష్యాలు కావు. మనుషుల మధ్య బంధాలు, అనుబంధాలు, ఆత్మీయతే జీవితాన్ని నిలబెట్టే నిజమైన సంపద.

### సమాజానికి పాఠం

పల్లెర్ల లక్ష్మీ నర్సారెడ్డి జీవితం కేవలం కుటుంబం లేదా ఉపాధ్యాయ వృత్తికి మాత్రమే పరిమితం కాలేదు. సమాజానికి ఏ విధంగా ఉపయోగపడాలన్న ఆలోచన ఆయనలో ఎప్పుడూ నిండుగా ఉండేది. పొదిలి మానవత శాఖలో సభ్యునిగా చేరి దాని అభివృద్ధికి తన వంతు సహకారం అందించారు. పాఠశాలలో బోధన పూర్తి చేసిన తర్వాత కూడా గ్రామ ప్రజలతో కలిసిపోతూ, వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారం చూపడానికి ప్రయత్నించేవారు. గ్రామంలో ఎవరైనా పేద విద్యార్థి చదువు ఆపే పరిస్థితి ఎదురైతే, తన వంతు సహాయం చేసేవారు. కొన్నిసార్లు పుస్తకాలు, డ్రెస్‌లు, ఫీజు కూడా భరించేవారు. ఒక విద్యార్థి చదువు ఆగిపోవడం అంటే ఒక సమాజం వెనక్కి తగ్గినట్టే అనే నమ్మకం ఆయనది. విద్యా సహాయం మాత్రమే కాకుండా, గ్రామంలోని చిన్న చిన్న సమస్యల పరిష్కారంలో కూడా ఆయన ముందుండేవారు. ప్రజలకు సలహాదారు, సమస్యల పరిష్కారకుడు, పెద్దలలో పెద్ద అన్నీ ఆయన ఒక్కరే. అందుకే ఆయనను అందరూ అభిమానిస్తారు. ఆయన ఎప్పుడూ చెప్పే మాట సమాజానికి మనం ఏం ఇచ్చామన్నది ముఖ్యం, మనం ఎంత సంపాదించామన్నది కాదు ఈ స్ఫూర్తిదాయక వాక్యం నేడు అనేక యువతను సేవా మార్గంలో నడిపిస్తోంది. ఒక తరం విలువలతో పెరిగితే, వచ్చే తరాలు సమాజానికి వెలుగులు నింపుతాయి. పల్లెర్ల లక్ష్మీ నర్సారెడ్డి కుటుంబం అందించిన ఈ ఆదర్శం ప్రతి ఇంటికి ఒక దిశానిర్దేశం. ఇది కేవలం వారి విజయగాథ కాదు, మనందరికీ ఒక మానవీయ పాఠం.

# శ్రద్ధాంజలి



## కీ॥శే॥ పల్లెర్ల లక్ష్మీ నరసారెడ్డి గారు

M.A : M.A (Edu)., Rtd. P.G.T Teacher.,

జననం : 15-07-1963 మరణం : 07-08-2025

మీరు మాతో లేకపోయినా,
మీ జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మాకు తోడుగా ఉంటాయి.
మీరు చూపిన ఆప్యాయత, ప్రేమ, సహకారం మేము ఎన్నటికీ మరవలేనివి.
మీ జీవన మార్గం మాకు ఆదర్శం.
నా ప్రతి పనిలోనూ మీ ప్రేరణ సజీవంగా ఉంటుంది.
మీ ఆకస్మిక మరణానికి చింతిస్తూ మీ ఆత్మకు శాంతి చేకూరాలని
హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.


-మీ ఆత్మీయ బంధువు


**బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు..**

**పొదిలి.**

# లక్ష్మీ నరసారెడ్డి అలనాటి జ్ఞాపకాలు































# శ్రద్ధాంజలి



## కీ॥ శే॥ పల్లెర్ల లక్ష్మీ నరసారెడ్డి గారు

M.A : M.A (Eud)., Rtd. P.G.T Teacher.,

**జననం : 15-07-1963    మరణం : 07-08-2025**

మీరు మాతో లేకపోయినా,
మీ జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మాకు తోడుగా ఉంటాయి.
మీరు చూపిన ఆప్యాయత, ప్రేమ, సహకారం మేము ఎన్నటికీ మరువము.
మీ జీవన మార్గం మాకు ఆదర్శం.
నా ప్రతి పనిలోనూ మీ ప్రేరణ సజీవంగా ఉంటుంది.
మీ ఆకస్మిక మరణానికి చింతిస్తూ మీ ఆత్మకు శాంతి చేకూరాలని
హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

-మీ సోదరుడు ...

**పల్లెర్ల వెంకటేశ్వర రెడ్డి** MA ., B.Ed
S.A Telugu
జడ్పీ హై స్కూల్, ఉప్పలపాడు.

# విద్యావేత్త పల్లెర్ల లక్ష్మీ నరసారెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 20) ప్రకాశం జిల్లా పొదిలి మండలంలోని బుచ్చనపాలెం అనే చిన్న గ్రామం నుంచి విద్యా విశ్వంలోకి అడుగుపెట్టి అనేక మంది విద్యార్థుల జీవితాలను సుసంపన్నం చేసిన వ్యక్తి పల్లెర్ల లక్ష్మీ నరసారెడ్డి. స్వగ్రామంలోనే ప్రాథమిక విద్యను పూర్తి చేసిన ఆయన, విద్యపై ఉన్న ఆసక్తి, కృషి, పట్టుదలతో చదువులో అగ్రగామిగా నిలిచారు. బిఏ వరకు విద్యాభ్యాసం పొదిలిలోనే సాగి, ఎస్వికెపి డిగ్రీ కళాశాలలో తన పట్టభద్ర విద్యను పూర్తి చేశారు. అనంతరం ఉన్నత విద్యను కొనసాగిస్తూ ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ., ఎం.ఈ.డి. పూర్తి చేయడం ద్వారా తన విజ్ఞానాన్ని మరింత పదిలం చేసుకున్నారు.





గురుకుల పాఠశాలల్లో తొలి అడుగువిద్యాబుద్ధులను బోధించాలన్న ఆసక్తితో ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టిన ఆయన, నాన్ జోనల్ నియామకాల కింద హైదరాబాద్ నార్సింగి గురుకుల పాఠశాలలో టిజిటిగా తొలి ఉద్యోగాన్ని పొందారు. ఇది ఆయన ఉపాధ్యాయ జీవితంలో కొత్త అధ్యాయం. విద్యార్థులపై చూపిన ప్రేమ, బోధనలో చూపిన అంకితభావం, క్రమశిక్షణతో ఆయన త్వరగానే అందరి మన్ననలు పొందారు. పిజిటిగా ప్రమోషన్ – మరింత పెద్ద బాధ్యత తన ప్రతిభతో, కృషితో పిజిటి (పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్)గా ప్రమోషన్ పొంది, నిజామాబాద్ జిల్లా ఉప్పలవాయ గురుకుల పాఠశాలలో విధులు నిర్వర్తించారు. ఈ దశలో ఆయన అనేకమంది విద్యార్థులకు ఉన్నత విద్యకు పునాది వేశారు. కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, విలువల పెంపుదల, క్రమశిక్షణ, సమాజ సేవా భావనల మీద కూడా ఆయన శ్రద్ధ పెట్టడం విశేషం.

## గుంటూరు, ప్రకాశం జిల్లాలో విశేషమైన సేవలు

తదనంతరం గుంటూరు జిల్లాలోని అచ్చంపేట, వినుకొండ, ప్రకాశం జిల్లా వెలిగొండ, అర్ధవీడు, దర్శి గురుకుల పాఠశాలల్లో ఆయన తన బోధనా సేవలు అందించారు. ప్రతి పాఠశాలలోనూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసి, ఆ ప్రాంతం నుంచి అనేక మంది వైద్యులు, ఇంజినీర్లు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు వెలువడేలా ప్రేరేపించారు. ఆయన బోధన వల్లనే అనేకమంది విద్యార్థులు తమలో ఉన్న ప్రతిభను వెలికి తీయగలిగారు.

## విద్యారంగంలో నిబద్ధత – సమాజానికి మార్గదర్శి

పల్లెర్ల లక్ష్మీ నర్సారెడ్డి జీవిత ప్రయాణం విద్య యొక్క విలువను ప్రతిబింబిస్తుంది. చిన్న గ్రామం నుంచి పెద్ద విశ్వవిద్యాలయం వరకు చేరుకోవడం, తరువాత రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గురుకుల పాఠశాలల్లో సేవలం దించడం, ఆయన నిబద్ధతకు నిదర్శనం. విద్యార్థుల విజయమే తన విజయమని నమ్ముతూ, వందలాది మంది జీవితాలను వెలుగులోకి తీసుకువచ్చిన ఆయన, నిజమైన విద్యావేత్త. ఆయన బోధన పొందిన విద్యార్థులు నేడు సమాజంలోని వివిధ రంగాల్లో స్థిరపడడం, ఉన్నత స్థానాలు దక్కించుకోవడం ఆయనకే గర్వకారణం. ఉపాధ్యాయ వృత్తిని సేవగా భావించిన ఆయన వంటి వ్యక్తుల వల్లే విద్యా రంగం పటిష్టంగా నిలుస్తోంది.

# శ్రద్ధాంజలి



## కీ॥శే॥ పల్లెర్ల లక్ష్మీనరసారెడ్డి గారు

M.A : M.A (Edu)., Rtd. P.G.T Teacher.,

జననం : 15-07-1963 మరణం : 07-08-2025

మీరు మాతో లేకపోయినా,
మీ జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మాకు తోడుగా ఉంటాయి.
మీరు చూపిన ఆప్యాయత, ప్రేమ, సహకారం మేము ఎన్నటికీ మరవలేనివి.
మీ జీవన మార్గం మాకు ఆదర్శం.
నా ప్రతి పనిలోనూ మీ ప్రేరణ సజీవంగా ఉంటుంది.
మీ ఆకస్మిక మరణానికి చింతిస్తూ మీ ఆత్మకు శాంతి చేకూరాలని
హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

-మీ ఆత్మీయ బంధువు

**కల్లం వెంకట సుబ్బారెడ్డి,**
**కన్వీనర్**
**మానవత స్వచ్ఛంద సేవ సంస్థ, పొదిలి**